# ఎ బుల్లెట్ ఫర్ షాడో



MVS PUBLICATIONS

## మధుబాబు

# ఎ బుల్లెట్ ఫర్ షాడో

(షాడో స్పై థ్రిల్లర్)

రచన

మధుబాబు

© Author

© Madhu Baabu

This digital book is published by -

కినిగె డిజిటల్ టెక్నాలజీస్ ప్రయివేట్ లిమిటెడ్.

సర్వ హక్కులూ రక్షించబడ్డాయి.

All rights reserved.

No part of this publication may be reproduced, stored in a retrieval system or transmitted in any form or by any means electronic, mechanical, photocopying, recording or otherwise, without the prior written permission of the author. Violators risk criminal prosecution, imprisonment and or severe penalties.

# ఎ బుల్లెట్ ఫర్ షాడో

తడి ఆరని కురులు టర్కీ టవల్ తో తుడుచుకుంటూ బాత్‌రూమ్‌లో నుంచి బయటికి వచ్చింది బిందు. కిచెన్ వైపు అడుగులు వేస్తూ "లేచావా?" అని ప్రశ్నించింది బెడ్‌రూమ్‌లో వున్న షాడోని ఉద్దేశించి.

లెక్క ప్రకారం రావాలి సమాధానం - లేవలేదు అని.

అటువంటిదేదీ ఆ రోజు రాలేదు.

"లేస్తావా, నీళ్ళ బక్కెట్‌ని తెచ్చి నెత్తిమీద కుమ్మరించమంటావా?" కాఫీ ప్రిపేర్ చేయటానికి రెడీ అవుతూ మరోసారి హెచ్చరించింది బిందు.

అప్పటికీ రాలేదు సమాధానం.

"మాటల్లో చెప్పితే నీకు ఏదీ అర్థం గాదు. వస్తున్నాను కొంచెం ఆగు" అంటూ సెగలు పొగలు కక్కుతున్న కాఫీని ఒక కప్పులోకి వంచి, బెడ్‌రూమ్ వైపు కదిలిందామె.

కదులుతుండగానే వినవచ్చింది రక్తన్ని గడ్డ కట్టించే భయంకరమైన షాట్ ఒకటి.

అదిరిపడి చేతిలోని కప్పును నేలమీద పడేసింది బిందు.

"రాజూ!" అని ఆందోళనగా పిలుస్తూ బెడ్ రూమ్ వైపు పరిగెత్తింది.

ద్వారంలోనే బ్రేక్ వేసినట్లు ఆగిపోయాయి ఆమె పాదాలు. లోపల కనిపించిన దృశ్యాన్ని చూసి చిత్తరువులా నిలబడిపోయిందామె.

నల్లటి పైజామా వేసుకుని వున్నాడు షాడో. తన చుట్టూ వున్న పరిసరాలను మరిచిపోయినట్టు సీరియస్ గా ప్రాక్టీస్ చేస్తున్నాడు కరాటే బ్లాక్ బెల్టు పాట్రన్స్‌ని.

లెక్కకు మించిన శత్రువులు తన చుట్టూ నిలబడి వున్నట్లు వుహించుకుని, వారితో పోరాటం కొనసాగించడమే ఆ పాట్రన్స్ యొక్క ముఖ్యోద్దేశం.

ఉన్నట్లుండి గాలిలోకి ఎగిరి , వెనక్కి పల్టీ కొట్టాడు షాడో. పాదాలు నేలకు ఆనిన మరుక్షణం - బెడ్ రూమ్ గోడలు దద్దరిల్లి పోయేలా షౌట్ చేసి, కుడికాలిని ప్రక్కకు విసిరాడు.

అదే సమయంలో ద్వారంలో నిలబడివున్న బిందు మీదికి ప్రసరించింది అతని దృష్టి. క్షణంలో పదోవంతు కాలం ఆమె అందాల్ని ఆస్వాదించటంలో మునిగి తన కాన్‌సన్‌ట్రేషన్‌ని పోగొట్టుకున్నాడు.

మరుక్షణం ముడతపడిపోయింది స్టిఫ్ గా ఉండవలసిన అతని ఎడమకాలు, బాలెన్స్ తప్పి ,దబ్ మని శబ్ధం చేస్తూ పడ్డాడు గచ్చుమీద.

గలగలా నవ్వింది బిందు.

నేలకు కొట్టిన రబ్బరు బంతిలా లేచాడు షాడో. అడ్డు వచ్చిన బెడ్ మీది నుంచి జంప్ చేసి ద్వారం వైపు దూకాడు.

గిర్రున పక్కకు తిరిగి డ్రాయింగ్ రూమ్ లోకి పరుగుతీసింది బిందు.

"పారిపోతే వదిలిపెడతానని అను కోకు. క్రింద పడితే అయ్యో పాపమని సానుభూతి చూపించాల్సింది పోయి , వెక్కిరిస్తావా?" అంటూ వెంట పడ్డాడు షాడో.

డ్రాయింగ్ రూమ్ లో నుంచి పోర్టికోలోకి పరుగు తీసింది బిందు. అక్కడి నుంచి పూ పొదల మధ్యగా ప్రహరీ గేటు వైపు దూసుకుపోయింది.

ఆమె చేయి గేటు మీద పడుతుండగానే , వేగంగా వచ్చి సడన్ బ్రేక్ తో గేటు ముందు ఆగింది కులకర్ణి గారి వైట్ అంబాసిడర్.

చటుక్కన మాయమైపోయింది బిందు వదనంమీది చిరునవ్వు.

డోర్ తెరుచుకొని క్రిందికి దిగబోతున్న కులకర్ణిగారి డ్రయివర్ చంద్ర అది గమనించి, వున్నట్లుండి క్రిందకు వంగాడు. ముందు టైర్ ని తట్టి చూసి ఎవరికీ అర్థం గాని భాషలో తిట్టడం ప్రారంభించాడు దాన్ని.

"ఏమిటది? ఏమయింది?" గేటు దగ్గరికి వచ్చిన షాడో బిందు చేయి పట్టుకుంటూ ప్రశ్నించాడు.

"యింటి ముందుకు వచ్చి పాడయిపోయే కారు యిదొక్కటే ప్రపంచంలో. దారిపొడుగునా జల్సాగా విజిల్ వేస్తూ వచ్చిన యీ పెద్దమనిషికి నన్ను చూసినప్పుడుగాని గుర్తుకు రావు యీ డొక్కు కారులో వున్న లోపాలు'' ఉబికి వస్తున్న కోపాన్ని అణిచి పెట్టుకోవటానికి విఫల ప్రయత్నం చేస్తూ అన్నది బిందు.

బిక్కముగంతో షాడో వైపు చూశాడు చంద్ర.

"నా తప్పేమి లేదు సార్! అక్కడికీ , కడుపులో నొప్పిగా ఉన్నదని వంకబెట్టి తప్పించుకుందామని చూశాను. కుదరలేదు. మిమ్మల్ని వెంటనే వెంటబెట్టుకు రమ్మని బాస్ ఆర్డర్స్''

"ఆల్ రైట్! లోపలికిరా...కాఫీ త్రాగి పోదాం , కమాన్ బిందూ.. కాఫీ రెడీయా?'' అంటూ బిందు చేయి పట్టుకుని పోర్టికో వైపు త్రిప్పాడు షాడో.

* * *

నిమిషానికి పదిసార్లు రిస్ట్ వాచి వంక చూసుకుంటున్న కులకర్ణి గారు - బాణంలా దూసుకువస్తున్న అంబాసిడర్‌ని గమనించగానే తేలికగా నిట్టూరుస్తూ చేతిని ఎత్తారు.

సడన్ బ్రేకుతో ఆయన ముందు ఆగింది అంబాసిడర్.

"చంద్రా! ఎయిర్ పోర్టుకి పోనీ... విమానం బయలు దేరటానికి యింకో పది నిమిషాలు మాత్రమే ఉంది వ్యవధి - " అంటూ డోర్ తెరిచి షాడో ప్రక్కన ఆశీనులైనారాయన.

"ఏమిటి సార్? ఎందుకింత హడవుడి?" అనబోతున్న షాడో, ఆయన కోటు జేబులోనుంచి తీసి యిచ్చిన కాగితాల్ని చూడగానే మాటల్ని మ్రింగేసి , దృష్టి ని ఆ కాగితాల మీద కేంద్రీకరించారు.

బ్రేక్ మీది కాలును తీసి యాక్సిలేటర్ మీద వేశాడు చంద్ర. కళ్ళెం విడిచిన గుర్రంలా పరుగు ప్రారంభించింది అంబాసిడర్. అయిదు నిమిషాల్లో ఎయిర్ పోర్టు ముందు ఆగింది.

* * *

మేఘాలను చీల్చుకుంటూ అరేబియన్ సముద్రం మీదుగా ప్రయాణం చేస్తోంది ఎయిర్ ఇండియా వారి బోయింగ్ 707 విమానం. మరో రెండు గంటల ఇరవై నిమిషాల్లో ఆఫ్రికన్ రేవు పట్టణం గుడ్ హోప్‌లో లాండ్ అవుతుంది అది.

పనామా పొగల్ని రింగులు రింగులుగా వదులుతూ, విమానపు విండోలో నుంచి కనిపిస్తున్న మేఘ పంక్తులను చూస్తున్నాడు - వెనక భాగంలో ఆఖరిసీటును ఆక్రమించుకున్న షాడో.

ఆలోచించుకునే వ్యవధి కూడా లేనంత స్పీడుతో ప్రారంభం అయింది ఎస్సైన్‌మెంట్. కులకర్ణి గారు యిచ్చిన కాగితాలను పూర్తిగా చదవకముందే విమానం ఎక్కవలసి వచ్చింది.

"గుడ్ హొప్‌లో కార్‌కోవ్ అనే సోవియట్ ఏజెంట్ నిన్ను కలుసుకుంటాడు. అన్ని విషయాలు అతను వివరంగా నీకు చెపుతాడు. విష్ యూ బెస్ట్ ఆఫ్ లక్ మై బాయ్ !" అంటూ ఆఖరి క్షణంలో ఆ కాగితాల్ని అతని చేతిలోంచి వూడలాక్కున్నారు కులకర్ణి.

సగం కాలిన పనామాను సీటుముందు అమర్చబడిన యాష్ ట్రేలో పడేసి మరో సిగిరెట్ ని వెలిగించుకుంటూ చదివిన కాగితాల్లోని మేటర్‌ని గుర్తుకు తెచ్చుకోవటానికి ప్రయత్నించాడు షాడో.

"లేడీస్ అండ్ జంటిల్మన్... ఇంకో పది నిమిషాల్లో మనం కేప్ సిటిని చేరుకుంటాం... దయచేసి మీ సేఫ్టీ బెల్టులను బిగించుకోండి ..." మృదువుగా వినవచ్చింది పైలట్ ఆఫీసర్ ఎనౌన్స్‌మెంట్ .

"నో స్మోకింగ్ ప్లీజ్ ..." అని వార్నింగ్ యిస్తున్న సైన్ బోర్డు ప్రత్యక్షం అయింది - పైలెట్ కాబిన్ ముందు.

విసుగ్గా తల విదిలించి వెలిగించిన పనామాను యాష్ ట్రేలో పడేశాడు షాడో. విమానం కేప్ టౌన్ ను సమీపించింది. రెండుసార్లు ఎయిర్ పోర్టు చుట్టూ రౌండ్లు కొట్టి ఏటవాలుగా దిగింది రన్ వే మీదికి.

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/kbook.php?id=1182**

* * *

**Read other books of Mr. Madhubabu @**

**http://kinige.com/kbrowse.php?via=author&id=20**